
# సుమిత్ర

నరసింగ్ ఠాకూర్



సాయంత్రం ఆరున్నర అయినా, శీత కాలం కావటంవల్ల అప్పటికే బాగా చీకటి పడింది. జోరుగా చలిగాలి వీస్తోంది. అటువంటి వేళప్పుడు రూమ్‌కి తాళం వేసి రాజశేఖరంగారి యింటికి బయలుదేరాను, సుమిత్రతో మాట్లాడి వద్దామని. ఆమెతో మాట్లాడి వస్తేనే కాని నా మనస్సు తేలిక పడదని, చాలాసేపు నాలో నేను తర్జన భర్జన పడ్డాక తెలిసి వచ్చింది. నిన్నటి సాయంత్రమే వాళ్ళింటికి వెళ్ళి వచ్చాను. మళ్ళా ఇప్పుడు వెళ్ళటం యేమంత బాగుండదేమో ! అనిపించింది దార్లో. అయినా విస్తూనే అడుగులు ముందుకు వేశాను.

రాజశేఖరం గారి యిల్లు సమీపిస్తుండగా ఒకటాక్సీ నా ముందుకువచ్చి ఆగింది. ఆ టాక్సీ వెనకసీట్లో రాజశేఖరంగారి భార్య పార్వతి, వారి యిద్దరు పిల్లలూ, ఓ ముసలావిడా ఉన్నారు. ఆ వృద్ధురాలిని అంతకుముందు నేను చూడలేదు. బహుశా పార్వతివాళ్ళ బంధువులైవుంటారని అనుకున్నాను.

'ఎక్కడికండీ ?' అంటూ పార్వతిని నేనే పలకరించాను ముందుగా.

'సుమిత్రకు సీరియస్‌గా ఉంది భాస్కరం'. అంది పార్వతి ఒణుకుతున్న కంఠంతో.

షాక్ తిన్నట్టయింది నాకు.

'సుమిత్రకు సీరియస్‌గా వుందా !' నమ్మలేనట్టు ఆశ్చర్యంగా అడిగాను.

'అవును భాస్కరం. సుమిత్ర చీర అంటుకుని వళ్ళంతా కాలిపోయింది. ఇది తెల్లవారు ఝామున జరిగింది. ఉస్మానియా హాస్పిటల్లో యెడ్మిట్ చేశాం' అంది పార్వతి ఆవేదన కూడుకున్న స్వరంతో. ఆమె మొహంలో దిగులు కనిపించింది.

'పదండి. నేనూ వస్తాను.' అంటూ డ్రైవరు ప్రక్క సీట్లో ఎక్కి కూర్చున్నాను.

టాక్సీ బయలుదేరింది. సుమిత్ర ఇటువంటి పనికి పూనుకోవడానికి గలకారణం గురించి ఆలోచించ సాగాను. ఆ ఆలోచనలు నాలో భయాన్ని కలిగించాయి.

'సుమిత్ర అలా ఎందుకు చేసింది ? కారణం తెలుసా ?' అడిగాను కాస్సేపటికి.

'ఏమో, భాస్కరం ... ఈ తెల్లవారు ఝామున, ఏదో చప్పుడైతే నేను వులికి పడి నిద్ర లేచాను. లేచి చూసేసరికి సుమిత్ర పడుకున్న గదిపై వెంటిలేటరు గుండా మంట కనిపించింది. నాకు భయం వేసి కంగారుగా మావార్ని లేపి విషయం చెప్పాను. వెంటనే ఆయన సుమిత్రవున్న గది దగ్గరికివెళ్ళి 'సుమిత్రా...సుమిత్రా' అంటూ తలుపుకొట్టి పిలిచారు బిగ్గరగా. ఎంతకీ సుమిత్ర పలకక పోయేసరికి తలుపులు బ్రద్దలుచేసి లోపలికి వెళ్ళాం. అప్పటికే సుమిత్ర వళ్ళుకాలి నేలమీద పడివుంది ... బ్రతుకుతుందన్న ఆశతో హాస్పిటల్లో యెడ్మిట్‌చేశాం'... అని మళ్ళా 'సుమిత్ర అలా ఎందుకు చేసిందో తెలియటంలేదు...దానికి ఇక్కడ నేనేం తక్కువ చేశాననీ ? ఏం కష్టాలు పెట్టాననీ ?' అంటూ పార్వతి కళ్ళల్లో నీళ్ళు నింపుకుంది.

ఆమెను ఎలా ఓదార్చాలో నాకు తెలియలేదు. మౌనంగా ఉండిపోయాను.

మరి కాస్సేపటికి టాక్సీ ఉస్మానియా హాస్పిటల్ చేరుకుంది. నేను టాక్సీ వానికి డబ్బులిచ్చాను, పార్వతి వద్దంటున్నా. ఆ తర్వాత పార్వతి తనయిద్దరు పిల్లల్ని తీసుకొని వడివడిగా హాస్పిటల్లోకి నడిచింది. నేనూ, ఆ వచ్చిన ముసలావిడ పార్వతి వెనకనే నడిచాం. గేటు దగ్గరవున్న జవాను మమ్మల్ని అడ్డ పెట్టలేదు. మేమంతా ఒక వార్డు చేరుకున్నాం. ఆ వార్డు పేరేమిటో నాకు తెలియదు. ఆ వార్డులో హో [illegible]

శేఖరంగారు నిలబడి ఉన్నారు. మరో యిద్దరు వ్యక్తులుకూడా ఆయనప్రక్కగా ఉన్నారు. వాళ్లను చూసేసరికి నాగుండె దడదడా కొట్టుకుంది, ఎటువంటి వార్త వాళ్ల దగ్గర్నుంచి వినవలసి వస్తుందోనని.

'ఇప్పుడెలా వుందండీ ?' అడిగింది పార్వతి ఆత్రుతగా రాజశేఖరం గారిని సమీపించి.

రాజశేఖరంగారు వెంటనే జవాబివ్వలేక పోయారు.

'సుమిత్ర మనల్ని విడిచి వెళ్లిపోయింది పార్వతీ' అతి కష్టంమీద వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ అన్నారాయన.

'ఆ ! ...' అంటూ గావుకేకపెట్టి కుప్పలా కూలిపోయింది పార్వతి.

'ధైర్యంగా వుండాలమ్మాయ్. నిన్ను చూసి పిల్లలుకూడా ఏడుస్తున్నారు ... వూరుకో...' అంటూ ముసలావిడ ఏడుస్తున్న పార్వతిని ఓదారుస్తోంది.

రాజశేఖరంగారిని పలకరించాలనుకున్నాను. కాని ఎందుకో నాకు ధైర్యం చాలలేదు.

కడసారిగా సుమిత్రను చూడాలనుకున్నాను. అక్కడేవున్న వార్డునర్సు వెంటరాగా, సుమిత్ర దేహాన్ని వుంచిన బెడ్ దగ్గరికి వెళ్లాను. సుమిత్ర శరీరంపైన తెల్లటిగుడ్డ నిండుగా కప్పబడి ఉంది. ఆ కప్పినగుడ్డను కొద్దిగా తొలగించిచూశాను నా వళ్లు జలదరించింది. 'ఎప్పుడూ అందంగా, ఆకర్షణీయంగా, అమాయకంగా కనపడే సుమిత్రేనా !...' అనిపించింది, అప్రయత్నంగా నా కళ్లు చెమ్మగిల్లాయి. ఉన్నట్టుండి నా కుడిచేతితో సుమిత్ర పెదాల్ని తాకి వెనక్కు తీసేసుకున్నాను. అలా అప్పుడు నా కెందుకు చేయాలనిపించిందో నాకే తెలియదు.

* * *

...సుమిత్రను నేను మభ్యపెట్టకుండా ఉండివుంటే, ఆ రోజు ఆమెతో నేనలా ప్రవర్తించకుండా ఉండివుంటే, ఆమె ఆత్మహత్య చేసుకోకుండా వుండేదేమో !...

ఆరునెలల క్రితం సంగతి—

హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న నేను నెలరోజుల సెలవుమీద స్వగ్రామమైన రాజమండ్రికి వెళ్లాను. తల్లిదండ్రుల్ని మిత్రుల్ని చూడాలనిపించి, ఆ వెళ్లినరోజు సాయంత్రమే నా బాల్యస్నేహితుడనా, ప్రాణస్నేహితుడైన ప్రసాద్‌రావు యింటికి వెళ్లాను. ఆ యింటి గుమ్మందగ్గర అతని చెల్లెలు సుమిత్ర ఎదురైంది.

# సుమిత్ర

'అన్నయ్య యింట్లో వున్నాడా ?' అడిగాను.

'లేదు. నిన్ననే మద్రాసుకి వెళ్లాడు' అంది.

'ఎందుకూ ?'

'అక్కడ అతనికి ఏదో కంపెనీలో ఉద్యోగం వచ్చింది' అని 'హైదరాబాద్ నుండి నువ్వెప్పుడొచ్చావ్ ?' అడిగింది.

'ఇవ్వాళే. ఎక్స్‌ప్రెస్‌లో' అన్నాను.

'మా అక్కయ్యా, పిల్లలూ అంతా బాగున్నారా ? నువ్వాళ్లింటికి ఇక్కడికి వచ్చేముందు వెళ్లావా ? ... ఎలా వున్నారంతా ?' అని తన ధోరణికి తనే నవ్వుకుంది సుమిత్ర.

'అందరూ బాగానే వున్నారు. బామ్మగారెక్కడా ?' అడిగాను.

## ఇది మీకు తెలుసా?

* మెరకపంటధాన్యాలు మంచివి.

* ధాన్యాలు జాగ్రత్తగా నిల్వ చేయాలి.

* తినేటప్పుడు [illegible] బాగా నమిలితినాలి.

* దంపుడుబియ్యం మంచివి.

* బియ్యం కడుగునీళ్లు కూడా మంచివి.

* బియ్యం ఉడకడానికి తగినంత మాత్రమే నీళ్లు ఉపయోగించాలి.

* రోజూ బియ్యంతో పాటు కేదైనా ధాన్యం వాడడం మంచిది.

* బియ్యంతోపాటు ఇతర పదార్థాలు వాడితేగాని మన భోజనం సక్రమాహారం అనిపించుకోదు.

'పెరటిదొడ్లో ఎవరితోటో మాట్లాడుతోంది. పిలుస్తాను. నువ్వు లోపలికి వచ్చి కూర్చో'. అంటూ బామ్మగారిని పిలవటానికి వెళ్లింది సుమిత్ర.

నేనువెళ్లి వరండాలోవున్న ఒక కుర్చీ మీద కూర్చున్నాను. ఆ యింట్లో బామ్మ గారు తప్ప మరో పెద్దదిక్కంటూ ఎవరూ లేరు. ప్రసాద్‌రావు వాళ్ల తల్లిదండ్రులు రెండేళ్ల క్రితం, తీర్థయాత్రలు చేస్తూ దురదృష్టవశాత్తూ పడవ ప్రమాదంలో చనిపోయారు. అప్పటి నుండి బామ్మగారే ఆ యింటి మంచి చెడ్డలు చూస్తున్నారు.

కాస్సేపటికి బామ్మగారువచ్చి కుశల ప్రశ్నలువేసి, పార్వతీ, వాళ్లపిల్లల గురించి అడిగారు. అన్నిటికీ సమాధాన మిచ్చాను. అంతట్లోకే ఎవరో పిలిస్తే లేచివెళ్లారు బామ్మగారు.

ఇంకాస్సేపటికి సుమిత్ర కాఫీ పట్టుకొచ్చింది.

కాఫీ కప్పు నాచేతి కందిస్తూ 'కంగ్రాచ్యులేషన్స్' అంది చిరునవ్వు మొహంతో.

ఆమె ఎందుకలా అన్నదో అర్థం కాలేదు. ఆమెవైపు ప్రశ్నార్థకంగా చూశాను.

'నువ్వురాసిన కథలు 'వెలుగు', యింకా 'వర్ణాంతర వివాహం' పత్రికలో పడ్డాయిగా చదివాను. బాగున్నాయి. నా ఫ్రెండ్సుకూడా మెచ్చుకున్నారు', అంది సుమిత్ర.

'థాంక్యూ !' అన్నాను చిన్నగా నవ్వుతూ.

కాఫీ త్రాగటం పూర్తిచేసి, ఖాళీ కప్పును ఆమె కందించాను. అలా అందిస్తున్నప్పుడు బుద్ధిపూర్వకంగా ఆమె వేలివేళ్లను తాకేను. సుమిత్ర నా కళ్లలోకి చూసి, అంతట్లోకే తల దించేసుకుంది.

'అయామ్‌సారీ' అన్నాను.


'నో మెన్షన్' అంది సుమిత్ర.

ఆమెతో కొద్దిసేపు మాట్లాడి యింటికి వచ్చేశాను.

అప్పటినుండి ఏదో ఒక టైములో ప్రసాద్‌రావు వాళ్లింటికి వెళ్లి సుమిత్రతో ఎన్నో విషయాల గూర్చి మాట్లా


వెలకు రు. 10/— వంతున

3 బ్యాండు గల ఆల్ వరల్డ్ నేషనల్ జపాన్ మాడల్ —70 లైట్ ఫీడెడ్




ట్రాన్‌సిస్టర్ రేడియో రు. 325 విలువగల దానిని వెలకు రు. 10/వంతున చెల్లించి పొందండి. ప్రతిగ్రామానికి,పట్టణానికి పంపగలం. మితమైనస్టాకే వుంది.నేడే వ్రాయండి.

UNITED INDIA CORPORATION
Halka 52 (R-55) AMRITSAR




రైల్వేస్టేషన్ వద్ద: రామాలయం వీధి.




# సుమిత్ర

డుతూండేవాణ్ణి. ఇకముందు నేను వ్రాయబోయే కథల గురించి చెప్పేవాణ్ణి. నా గురించీ నా వుద్యోగం గురించి నేను గొప్పగా చెప్పుకుంటే సుమిత్ర నమ్మింది.

నా సెలవుదినాలు గడిచిపోయాయి. ఆరోజు నేను హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరుతాననగా, మధ్యాహ్నం రెండు గంటలప్పుడు సుమిత్ర వాళ్ళింటికి వెళ్ళాను. యింట్లోకి వెళ్ళేసరికి, ఎవ్వరూ కనిపించలేదు. అలికిడిలేదు. అంతా నిశ్శబ్దంగా ఉంది. అటూ ఇటూ చూశాను. ఎవరూ కనిపించలేదు. ప్రక్క గదిలోకి తొంగిచూశాను. ఆ గదిలో మంచంమీద సుమిత్ర నిదురపోతూ కనిపించింది. మరెవ్వరు కనిపించలేదక్కడ. 'సుమిత్రా' అని పిలుద్దామని నోటిదాకా వచ్చింది. కాని ఎవరో నా నోటిని కట్టివేసినట్లు పైకి చెప్పలేకపోయాను. సుమిత్ర నిద్రలో వుంది' నాలో నేను గొణుక్కున్నాను. మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ, మంచాన్ని సమీపించి నిలబడ్డాను. నిండుగా హాయిగా, నిద్రపోతోంది సుమిత్ర. ఒంటరిగా ఉంది. యువ్వనోద్రేకం నన్ను బలహీనుణ్ణి చేసింది. వెంటనే సుమిత్రపైవాలి ఆమె ఎర్రటి పెదాలను ముద్దు పెట్టుకున్నాను.

సుమిత్ర వులిక్కిపడి మంచంపైనుండి లేచి నిలబడింది. కంగారు పడిపోతూ నలువైపులా చూసింది. బెదురు చూపులతో ఆమె నావైపు చూసేసరికి,

'నేను హైదరాబాద్ ఈ రోజు... మీ అక్కయ్య' మాటలు సరిగా నా నోటి నుండి పెకిలిరాలేదు.

సుమిత్ర లోనికివెళ్ళి, ఒక పండ్ల బుట్టను పట్టుకొచ్చింది.

'దీన్ని మా అక్కయ్యకివ్వు. పిల్లల్నీ, అందర్నీ అడిగానని చెప్పు' అంది.

'తప్పు జరిగింది. నన్ను క్షమించు' అన్నాను మెల్లగా.

సుమిత్ర అందుకు మృదువుగా నవ్వి వూరుకుంది.

'నువ్వు హైదరాబాద్‌కు వచ్చేయరాదూ, మా అక్కయ్యదగ్గర వుండొచ్చు' అన్నాను, ఏదో ఆవేశంతో.

'నాకూ రావాలనే వుంది. వస్తాను కొద్దిరోజుల్లో' అంది సుమిత్ర.

'తప్పకుండా వస్తావు కదూ? నీ గురించి చూస్తూంటాను' అని అక్కడ్నుంచి వచ్చేశాను.

నేను హైదరాబాదుకు తిరిగి వచ్చిన రోజే రాజశేఖరంగారింటికి పిలువకనే వెళ్ళలే పోయాను. ఆ మర్నాడు సాయంత్రం వెళ్ళాను, సుమిత్ర అందివ్వమని యిచ్చిన పండ్లబుట్టను తీసుకొని. నేను వెళ్ళేసరికి వాళ్ళ యింట్లో సుమిత్ర కనిపించింది. ఆమె ఇంత త్వరగ రాజమండ్రి నుండి వచ్చేసినందుకు నేను ఆశ్చర్యపోయాను. ఆ విషయమే అడిగితే చిన్నగా నవ్వి వూరుకుంది సుమిత్ర.

'భాస్కరం! ఏవైనా నవలలూ కథలపుస్తకాలు వుంటే తెచ్చి ఇస్తావా?'

'తప్పకుండా. ఇక నా కదేగా పని' అన్నాను చిలిపిగా.

ఆ తరువాత ఆఫీసు పనితో నేను సతమత మౌతున్నా తీరుబడి చేసుకొని వారానికి మూడు నాలుగు రోజులైనా రాజశేఖరంగారి యింటికి వెళ్ళి సుమిత్రకు పుస్తకాలు అందిస్తూ ఉండేవాణ్ణి.

అలా నాలుగు నెలలు గడిచిపోయాయి. సుమిత్ర నా పట్ల చూపుతున్న ఆదరాభిమానాలనుబట్టి, ఆమె నన్ను మనసారా ప్రేమిస్తున్నదని గ్రహించాను. కాని అటువంటి ప్రేమ నాలో ఆమెపట్ల కలగలేదు.

ఆ రోజు ఆదివారం. సాయంత్రం అయిదు గంటలయింది. కొన్ని నవలలు కథల పుస్తకాలు పట్టుకొని రాజశేఖరంగారింటికి వెళ్ళాను. బయటి తలుపు వేసి వుంది. తలుపు కొట్టాను. సుమిత్ర వచ్చి తలుపు తీసింది.

'ఇంట్లో ఎవరూ వున్నట్లు లేదే ?' అడిగాను.

'లేరు. బావ ఫ్రెండ్ యెవరో డిన్నరుకు పిలిస్తే అంతా వెళ్ళారు.

'నేను లోనికి రావొచ్చా?'

'రా. వచ్చి కూర్చో.' అని, సుమిత్ర లోనికి వెళ్ళింది.

సుమిత్ర డిన్నరుకు ఎందుకు వెళ్ళలేదో నేను అడగలేదు. బయటి తలుపు

గడియవేసి, ప్రక్క గదిలోకి వెళ్లి సోఫా మీద కూర్చున్నాను. తెచ్చిన పుస్తకాలను టేబిల్‌మీదికి విసిరేశాను. సోఫాలో అలా ఎంతోసేపు కూర్చోలేక పోయాను. లేచి అటూ యిటూ తిరిగాను. అనుకోకుండా లభించిన ఈ అవకాశాన్ని జార విడువ కూడదు. ఈ ఆలోచన కలిగేసరికి నా శరీరం గగుర్పొడిచింది. నా కళ్లు ఎర్ర బడ్డాయి. ఆ గది కిటికీలను మూసి వేశాను. గదిలో వెలుతురు తగ్గింది. అప్పుడే సుమిత్ర లోనికి వచ్చి కాఫీ కప్పును టేబిల్ పైన వుంచింది. నేను వెళ్లి ఆ గది తలుపు గడియ వేశాను. సుమిత్ర బెదురు చూపులతో నా వైపు చూసింది. ఆమెను మెల్లగా సమీపించి దగ్గరకు తీసుకున్నాను. సుమిత్ర కాదన లేదు. ఆమెను గింపుగా నా చేతుల్లో బంధించివేశాను. నన్ను ఆమె వారించ లేదు. నా కామోద్రేకానికి సుమిత్ర లొంగిపోయింది.

నా వాంఛను తీర్చుకున్నాను. ఇక నా కక్కడ వుండాలనిపించ లేదు. లేచి నా రూమ్‌కి వచ్చేశాను. జరిగింది తప్పుకాదని నాకు నేను సమ ర్థించుకున్నాను. సుమిత్ర తన యిరవై రెండేళ్ల జీవితంలో నా లాంటి వారిని ఎందరిని చూసి ఉంటుందో! ... అందికే ఆ సమయంలో నన్ను అడ్డు పెట్టలేదు. నేను సుమిత్ర పవిత్రతను శంకించాను. అదైనా ఆమెను పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశ్యం నాకు లేదు కాబట్టి ఆ విషయం గురించి అంతగా పట్టించుకో లేదు.

ఆ తరవాత నెల రోజులదాకా రాజ శేఖరంగారి యింటివైపు వెళ్లలేదు నేను. ఈ లోగా నా మేనమామ కూతురుతో నా వివాహం నిశ్చయం చేశారు నా తల్లి దండ్రులు. వివాహ పత్రికలు కూడా ముద్రించబడ్డాయి. ఓ రోజున శుభలేఖ తీసుకొని రాజశేఖరంగారింటికి వెళ్లాను. లోలోపల నా మనస్సు పీకుతునే వున్నా పైకి మాత్రం దానిని కనపర్చనివ్వలేదు.

ఈసారి నేను వెళ్లేసరికి అందరూ యింట్లోనే వున్నారు. రాజశేఖరంగారు బయట వరండాలో కూర్చున్నారు. నన్ను చూసి చిరునవ్వు వదనంతో ఆహ్వానిం చారు. పార్వతి లోపలి నుండి ఒక కుర్చీ తెచ్చివేసింది. నేను కూర్చున్నాను. పార్వతి వెళ్లి గుమ్మం దగ్గర నిల బడింది. ఆమె వెనక సుమిత్ర వచ్చి నిల్చుంది. పిల్లలిద్దరూ చిన్న ఇసక దిబ్బమీద ఆడుకుంటూ కనిపించారు.

'చాల రోజులకు కనిపించావ్' అంది పార్వతి.

'తీరుబడిలేక రాలేదు. ఈ మధ్య ఊళ్లో లేను' అన్నాను.

'ఏమిటి సంగతులు. ఏదో శుభలేఖ పట్టుకొచ్చినట్టుందే' అన్నారు రాజశేఖరం గారు.

'నా మేరేజ్ అండీ' అంటూ ఆయ నకు పత్రికను అందించాను.

'గుడ్...గుడ్' అంటూ దాన్ని అందు కున్నారాయన.

'ఎవరితో? ఇంత సడన్‌గా చేసుకుం టున్నావేమిటి!' అడిగింది పార్వతి ఆశ్చర్యపోతున్నట్టు.

'నా మేనమామ కూతురు ఉషతో నండీ' అన్నాను, అలా అంటూ సుమిత్ర వైపు చూశాను. ఈ సంభాషణ వింటున్న ఆమె ముఖంలో ఎలాంటి భావాలు ప్రద ర్శితవౌతాయో నని. కాని ఆమెముట్టుకు నిశ్చలంగా, నిర్మలంగానె వున్నట్టు క పించింది. ఆమెలో ఎలాంటి మార్పు కలగక పోవడం నాలో ఆశ్చర్యాన్ని కలి గించింది.

'తప్పకుండా మీరంతా పెళ్లికిరావాలి' అని చెప్పి, లేచి వచ్చేశాను.

నే నక్కడ వున్నంతసేపూ సుమిత్ర మాట్లాడలేదు. నేను వెడుతున్నప్పుడైనా మాట్లాడుతుం దనుకున్నాను. కాని అలా జరగలేదు. నా మనస్సెందుకో బాధ పడింది. సుమిత్రకు అన్యాయం చేస్తున్నా నేగా ననిపించింది. సుమిత్రతో ఒక సారి మాట్లాడివుంటే బాగుండేది అను కున్నాను. ఆ రోజు రాత్రి నాకు సరిగా నిద్రరాలేదు. సుమిత్ర రూపమే పదే పదే కనిపించింది నిద్రలో.

ఆ మర్నాడు సుమిత్రతో ఏదో మాట్లాడి వస్తేనేకాని నా మనస్సుకి శాంతి వుండదని — బాగా ఆలోచించేక తెలిసివచ్చింది. అందుకే చీకటిపడ్డాక చల్లటిగాలి వీస్తున్నా! రాజశేఖరంగారి యింటికి బయలుదేరాను, సుమిత్రతో మాట్లాడి వద్దామని. కాని అప్పటికే సుమిత్ర ఈ లోకాన్ని విడిచి వెళ్ళి పోయింది. ●

